పోరాటయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ

చిక్కడపల్లి : నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్, ముఠా జయసింహ

చిక్కడపల్లి, సెప్టెంబర్ 27 : తెలంగాణ పోరాటయోధుడు, స్వాతంత్ర్య సమర యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయమని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. పద్మశాలీ ప్రజా సంఘం, ముషీరాబాద్ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమాన్ని శుక్రవారం అశోక్‌నగర్‌లోని బాపూజీ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఠా గోపాల్ , రాజ్యసభ సభ్యులు డా.కె.లక్ష్మణ్, అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్సీలు ప్రొ. కోదండరామ్, ఎల్.రమణ, కార్పొరేటర్లు పావని, రచణశ్రీ, బీఆర్ఎస్ యువజన నాయయకుడు ముఠా జయసింహ, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, బీఆర్ఎస్ నగర నాయకులు నగర నాయకుడు ఎం.ఎన్. శ్రీనివాస్ రావు, బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు గుర్రం శంకర్ సంగిశెట్టి జగదీశ్, అరుణోదయ విమలక్క హాజరై బాపూజీ విగ్రహానికి నివాళులర్పించారు.

పద్మశాలీ ప్రజాసంఘం కార్యదర్శి పున్న సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బింగి నవీన్ కుమార్, ఉపాధ్యక్షుడు ఎయిర్‌టెల్ రాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలీ సంఘం కోశాధికారి దేవేందర్, ముషీరాబాద్ ప్రజా సంఘం నాయకులు గెంట్యాల ప్రభాకర్, సహాయ కార్యదర్శి బల్ల ప్రశాంత్, మార్గం అమర్ కుమార్; చింతకింద వంశీ, భిక్షపతి, బొట్టు శ్రీను, బీఆర్ఎస్ గాంధీ నగర్ డివిజన్ అధ్యక్షుడు రాకేశ్‌కుమార్, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు రత్నసాయి చంద్, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు అభిషేక్ కెనడి, పలు పార్టీ, వివిధ సంఘాల నాయకులు తరలి వచ్చి కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళులర్పించారు.

తెలంగాణ సాధన కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు కొండా..

బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్ రెడ్డి అచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సాధన కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. కార్యక్రమంలో బీర్ఎస్ నాయకులు సిరిగిరి శ్యామ్, ఎయిర్‌టెల్ రాజు పాల్గొన్నారు.

ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

ముషీరాబాద్ : స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమ నేత కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు వేడుకలు ముషీరాబాద్ నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. ముషీరాబాద్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆర్టీసీ క్రాస్‌రోడ్ వద్ద జరిగి వేడుకల్లో అధ్యక్షుడు అతినగరం సుదేశ్ పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీ కి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మంతెన ధశరత్, సోమా సతీష్, బోనం ఊర్మిళ, నారాయణమూర్తి, సతీష్, గౌరీశం, గణేశ్, అనిల్, ఎయిర్‌టెల్ రాజు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా విద్యానగర్‌లో బిఆర్ఎస్ నేత సురేందర్ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే ముఠా గోపాల్ పాల్గొని నివాళర్పించారు. కార్యక్రమంలో ముఠా జయసింహా, బి.శ్రీనివాస్‌రెడ్డి, మహ్మద్ ఖదీర్, రవియాదవ్, హరీష్, అబ్బు, ధర్మా, జ్ఞాని, గోపి, అస్లాం, రాజు, నాగులు పాల్గొన్నారు.

ఉస్మానియా యూనివర్సిటీ : తొలి తెలంగాణ పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఉస్మానియా యూనివర్సిటీ, తార్నాకల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఓయూజేఏసీ చైర్మన్ బాలకృష్ణ నేత ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ ప్రొ. కోదండరామ్ హాజరయ్యారు. వివిధ విద్యార్థి సంఘాల నాయకులు నిజ్జన రమేశ్, ఆశప్ప, మద్దెల సంతోష్, రాంబాబు నాయుడు, సలీం పాషా, అరుణ్‌కుమార్, రెడ్డి శ్రీనివాస్, వలిగొండ శ్రీనివాస్, విజయ్, శేఖర్‌యాదవ్, బోనాల నగేశ్, దిలీప్, శివకుమార్, వర్కాల రవి, రాపోలు వాసు పాల్గొన్నారు.

ఎనుగంటి రాజు నేత ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల ఆవరణలోనే జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య హాజరయ్యారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు రాము, విక్రం, నాగరాజు,మహేశ్, మధు, బొమ్మ నరేందర్, గుజ శ్రీకాంత్, అనురాధ, హరినాథ్, చాణిక్య, వెంకటస్వామి, కృష్ణ మూర్తి పాల్గొన్నారు.

డిప్యూటీ మేయర్ క్యాంప్ ఆఫీస్‌లో నిర్వహించిన కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డిలు బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళుర్పించారు.

ముషీరాబాద్ : కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే ముఠా గోపాల్

ట్యాంక్‌బండ్ జలదృశ్యం వద్ద ఉన్న బాపూజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నగేశ్ ముదిరాజ్

బాపూజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఆర్.కృష్ణయ్య

ముషీరాబాద్ : కొండాలక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పద్మశాలీ సంఘం అధ్యక్షుడు సుదేశ్

స్వాతంత్ర్య సమరయోధులు, తెలంగాణ ఉద్యమకారులు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జెల నాగేశ్, జీహెచ్ఎంసీ కో ఆప్షన్ మాజీసభ్యుడు సీఎన్.నర్సింహ ముదిరాజ్, కంటోన్మెంట్ బీఆర్ఎస్ నాయకులు జంగలి రాజు, రావుల సతీశ్, సుమిత్, కార్తీక్ తెలంగాణ భవన్‌లో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాలర్పించారు.

- కంటోన్మెంట్ / మారేడ్‌పల్లి

చిక్కడపల్లి : బాపూజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీకార్పొరేటర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వి.శ్రీనివాస్ రెడ్డి

చిక్కడపల్లి : నగర కేంద్ర గ్రంథాలయంలో బాపూజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పద్మజ

కొండా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రొ. కోదండరామ్

ఉస్మానియా యూనివర్సిటీ : బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న డిప్యూటీ మేయర్ దంపతులు

పైపులైన్ పనులు పరిశీలన

వీఎస్టీ వద్ద చేపడుతున్న వరదనీరు, డ్రైనేజీ పైపులైన్ పనులను ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ శుక్రవారం పరిశీలించారు. పనుల పురోగతి అడిగి తెలుసుకున్న ఆయన త్వరిగతిన పనులు పూర్తి చేయాలని అధికారును ఆదేశించారు. ట్రాఫిక్ ఇక్కట్ల దృష్ట్యా యుద్ధప్రాతిపదిన పనులు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ విభాగం నాయకుడు ముఠా జయసింహ, అడిక్‌మెట్ డివిజన్ అధ్యక్షుడు బల్లా శ్రీనివాస్ రెడ్డి, హరీష్, కిశోర్, జ్ఞానేశ్వర్, అబ్బు, సత్యనారాయణ, మహ్మద్ పాల్గొన్నారు.

- ముషీరాబాద్

సమస్యలు వెంటనే పరిష్కరిస్తున్నాం

ఫిర్యాదులు అందిన వెంటనే పరిశీలించి పరిష్కరిస్తున్నామని సీతాఫల్‌మండి కార్పొరేటర్ హేమ అన్నారు. శుక్రవారం శ్రీనివాసనగర్ లోని సవురాల బస్తీ (ఆయిమాత ఆలయం), బీదల బస్తీ, మైలార్‌గడ్డ ఏక్ నంబర్ లైన్ ప్రాంతాల్లో సీసీ రోడ్డు నిర్మాణ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ.. పనులు సకాలంలో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పనులు మంజూరయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో ఈఈ సువర్ణ, ఏఈ కౌశిక్, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు మోహన్ రెడ్డి, సీతారాం పాల్గొన్నారు.

- సికింద్రాబాద్

చిక్కడపల్లి, సెప్టెంబర్ 27 : ప్రజల సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ అన్నారు. కవాడిగూడ డివిజన్‌లోని ఈశ్వరమ్మవాడలో శుక్రవారం జయసింహ పర్యటించారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్ దృష్టికి తీసుకొస్తున్న ప్రతీ సమస్యను పరిష్కరిస్తున్నారని తెలిపారు. ఈశ్వరమ్మ వాడలో నెలకొన్న సీవరేజీ, స్ట్రీట్‌లైట్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కవాడిగూడ డివిజన్ అధ్యక్షుడు శ్యామ్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి సాయి, ప్రభాకర్, నాయకులు సంతోష్, మధు, బస్తీ నాయకుడు హరీశ్ యాదవ్ పాల్గొన్నారు.

యాదవుల సమస్యలు పరిష్కరించాలి

ఎమ్మెల్యే తలసానిని సన్మానిస్తున్న నల్లగొండ జిల్లా యాదవ మహాసభ అధ్యక్షుడు ఏడుకొండల యాదవ్

బేగంపేట్ సెప్టెంబర్ 27: అఖిల భారత యాదవ మహాసభ నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన ముచ్చర్ల ఏడుకొండల యాదవ్ మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కలిశారు. శుక్రవారం మారేడ్‌పల్లిలోని ఆయన కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి శాలువతో సన్మానించారు. ఏడుకొండల యాదవ్‌కు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. యాదవ సంఘం అభివృద్ధికి పాటుపడాలని యాదవులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో నల్లగొండ జిల్లాకు చెందిన యాదవ సంఘం నాయకులు గోవర్ధన్‌యాదవ్, సుధాకర్ యాదవ్, కడారి అంజయ్య యాదవ్ ఉన్నారు.

ఎమ్మెల్యేకు ఆహ్వానం

అమీర్‌పేట్ హనుమాన్ ఆలయంలో అక్టోబర్ 3 నుంచి 12వ తేదీ వరకు శ్రీ దేవీ శరన్నరాత్రి మహోత్సవాలు జరుగనున్నాయి. వేడుకలకు హాజరు కావాలని ఈవో జయంతి శుక్రవారం సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కుమారేడ్‌పల్లిలోని తననివాసంలో ఉదయం ఆహ్వానపత్రికను అందజేశారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు ఆశీర్వచనాలు పలికి ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారి, బీఆర్ఎస్ నాయకులు కూతురు నర్సింహ, కట్టా బలరాం పాల్గొన్నారు.

- అమీర్‌పేట్

అడవి బాపిరాజుకు నివాళి

చిక్కడపల్లి త్యాగరాయగాన సభలో జరుగుతున్న శతాబ్ది పూర్వ మహనీయుల యాదిలో భాగంగా శుక్రవారం బహుముఖ ప్రజ్ఞాశీలి, రచయిత అడవి బాపిరాజు సంస్మరణ సభ జరిగింది. కార్యక్రమానికి పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త ముఖ్యఅతిథిగా విచ్చేసి అడవి బాపిరాజు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పొత్తూరి సుబ్బారావు, వంశీ రామరాజు, మాణిక్ పాల్గొన్నారు.

- ముషీరాబాద్

'క్షమా' శ్లోకం పఠనం

శ్రీవారి లడ్డూ తయారీలో జంతు కొవ్వు అవశేషాలను కనుగొనడాన్ని నిరసిస్తూ సనత్‌నగర్ మోడల్ కాలనీలో భక్తులు క్షమా శ్లోకాన్ని 11 సార్లు పఠించారు. కారకులను శిక్షించాలని శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని వేడుకున్నారు. రెండు రోజులుగా కొనసాగుతున్న బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ చేస్తున్న 'శ్రీమద్భాగవతం' ప్రవచనాల అనంతరం కాలనీ వాసులు దోషాలపై ప్ల కార్డులు చేతబూని తమ నిరసనను వ్యక్తం చేశారు.

- అమీర్‌పేట్

సమస్యల పరిష్కారమే ధ్యేయం

చిన్న కమేళా బస్తీలో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే శ్రీ గణేశ్

బొల్లారం, సెప్టెంబర్ 27 : ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయమని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేశ్ అన్నారు. శుక్రవారం ఏడో వార్డు పరిధిలోని తిరుమలగిరి టీచర్స్ కాలనీ, చిన్న కమేళాబస్తీలో పర్యటించారు. టీచర్స్ కాలనీ వాసులు పార్కులో రీడింగ్ రూం, కమ్యూనిటీ హాల్, చిన్న కమేళా బస్తీవాసులు రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, ప్రభుత్వ పథకాల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. సానూకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ భిక్షపతి రెడ్డి,ప్రభాకర్ రెడ్డి, మంజుల, భార్గవి, రూప, సబిత, గోకుల్, రాజేందర్, నాయకులు సరిత, అర్వింద్, జూలియస్ సంతోష్, భవాని పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు వాహనాలు అందజేత

పారిశుధ్య కార్మికులకు వాహనాలను అందజేస్తున్న కార్పొరేటర్ ప్రసన్నలక్ష్మి

అడ్డగుట్ట, సెప్టెంబర్ 27 : పరిసరాల పరిశుభ్రతలో పారిశుధ్య కార్మికుల కీలకమని అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం తుకారాంగేట్ వార్డు కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు చెత్తను సేకరించే వాహనాలను అందజేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రతపై ప్రజలు బాధ్యతగా నడుచుకోవాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకూడదని సూచించారు. వాహనాల అందజేతతో చెత్త తొలగింపు మరింత సులభమవుతుందని కార్పొరేటర్ అన్నారు. కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జి సౌజన్య, బీఆర్ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్, పెండెం మనోహర్, దాసరి శ్రీనివాస్, పొన్నాల రాజు, అమర్ బాన్సోడే, ఇస్మాయిల్, కిట్టు, మోహన్, స్వామి పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

రామన్నకుంట చెరువు వద్ద స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా వ్యర్థాలను తొలగిస్తున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్

బోర్డు అదికారులతో కలిసి స్వచ్ఛతా హీ సేవాలో పాల్గొన్న బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్

కంటోన్మెంట్, సెప్టెంబర్ 27 :బోర్డు అధికారులు, ప్రజలు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్ సూచించారు. శుక్రవారం న్యూ బోయిన్‌పల్లిలోని రామన్నకుంట చెరువు వద్ద కంటోన్మెంట్ బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీ గణేశ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రామన్నకుంట చెరువులోని వ్యర్థాలను అధికారులు, సిబ్బందితో కలిసి తొలగించారు. కార్యక్రమంలో రక్షణ శాఖ దక్షిణ కమాండ్ డైరెక్టర్ అమూల్ బి జగ్తాప్, కంటోన్మెంట్ బోర్డు సీఈఓ మధుకర్ నాయిక్, జాయింట్ సీఈఓ పల్లవి విజయ వంశీ, ఆరోగ్య విభాగ అధిపతి దేవేందర్, పారిశుధ్య విభాగాధిపతి మహేందర్, బోర్డు మాజీ సభ్యుడు పాండు యాదవ్ పాల్గొన్నారు.

స్వచ్ఛతా హీ సేవాలో జంపన ప్రతాప్..

బోర్డు అధికారులు పరిసరాల పరిశుభ్రత కోసం ప్రజలను భాగస్వామ్యం చేయడం అభినందనీయమని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ అన్నారు. రామన్నకుంట వద్ద బోర్డు అధికారులు చేపట్టిన స్వచ్ఛతా హీ సేవాలో ప్రతాప్ పాల్గొన్నారు.

బొల్లారం : ప్రధాని మోదీ (ఏక్ పేడ్ మా కే నామ్) పిలుపు మేరకు స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా తిరుమలగిరిలోని రవి కాలనీ, బంజారా నగర్, ఐఓబీ కాలనీ పార్కులో మొక్కలు నాటారు. కార్యక్రమంర్ల రవి కాలనీ అధ్యక్షుడు మల్లికార్జున్ రావు, బంజారానగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి వై.వి.రావు, రవి పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న కాలనీ వాసులు

కార్మికులు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

జీహెచ్ఎంసీ కార్మికులకు మందులు అందజేసిన కార్పొరేటర్ హేమలత

బన్సీలాల్‌పేట్, సెప్టెంబర్ 27 : పారిశుధ్య కార్మికులు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలనిని కార్పొరేటర్ కే హేమలత అన్నారు. శుక్రవారం బోయిగూడ ఐడీహెచ్ కాలనీలోని గాంధీ ఆరోగ్య కేంద్రంలో జీహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికుల కోసం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రశాంతి వారికి పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య సలహాలు, మందులను అందజేశారు. కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటేశన్ రాజు, గజ్జెలశ్రీను, జీహెచ్ఎంసీ ఎస్ఎఫ్ఏ గోవింద్ రాజ్ పాల్గొన్నారు.

ఎవర్‌గ్రీన్ కమ్యూనిటీ హాల్‌లో..

అప్సా స్వచ్ఛంద సంస్థ, ఫ్యామిలీ ప్లానింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో భోలక్‌పూర్‌లోని ఎవర్‌గ్రీన్ కమ్యూనిటీ హాల్‌లో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నళిని 180 మందికి పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. ప్రోగ్రాం మేనేజర్ బాబురావు మాట్లాడుతూ.. హెచ్ఐవీ వ్యాపించకుండా వచ్చిన కొత్త మందులు వివరాలు తెలిపారు. కార్యక్రమంలో అప్సా కో – ఆర్డినేటర్ బి.రమేశ్, శోభ, రాజేశ్వరి, శ్రావణి, లావణ్య, ఇందిర, మల్లిక, ఎవర్‌గ్రీన్ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యనారాయణ, కార్యదర్శి రవీందర్, ఉపాధ్యక్షుడు ఎల్లేశ్వర్ పాల్గొన్నారు.

భోలక్‌పూర్‌లో మందులు అందజేస్తున్న నిర్వాహకులు

టీటీజీడీఏ 'గాంధీ' యూనిట్ అధ్యక్షుడిగా డాక్టర్ కిరణ్

బన్సీలాల్‌పేట్, సెప్టెంబర్ 27 : తెలంగాణ ప్రభుత్వ బోధనా వైద్యుల సంఘం, గాంధీ దవాఖాన యూనిట్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రెండేండ్ల పాటు కొనసాగే నూతన కమిటీ అధ్యక్షుడిగా డాక్టర్ బి.కిరణ్, ఉపాధ్యక్షులుగా హర్షిత, విక్రమ్, అనిల్, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ మదన్‌మోహన్, ఉప కార్యదర్శులుగా అర్జున్, త్రిభువన్, నాగరాజు, కోశాధికారిగా డాక్టర్ రమేశ్, పది మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. ప్రభుత్వ బోధనా వైద్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అధ్యక్షుడు కిరణ్ తెలిపారు.

ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేశ్ అన్నారు. ప్రకాశ్‌నగర్ ఎక్స్‌టెన్షన్ బస్తీ, తాతాచారి కాలనీ ప్రాంతాల్లో కాంగ్రెస్ నాయకులతో కలిసి పర్యటించారు. డ్రైనేజీ, పారిశుధ్యం, వీధి దీపాల సమస్యలు స్థానికులు రమేశ్ దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు విశాల్‌సుదం, రమేశ్, రమాదేవి, నర్సింగరావు, అరుణ్‌గౌడ్ పాల్గొన్నారు.

- బేగంపేట్

విద్యుత్ ఉండని ప్రాంతాలు

ముషీరాబాద్ : టి.ఎస్.ఎస్.పి.డి.సి. ఆజామాబాద్ డివిజన్ 11కె.వి. అంబర్‌పేట్, పటేల్ నగర్, సీసీ షరాఫ్, తులసీ నగర్, కృష్ణనగర్, డి.డి. కాలనీ ఫీడర్‌ల పరిధిలో విద్యుత్ లైన్లలో మరమ్మతుల కారణంగా శనివారం (నేడు) విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆజామాబాద్ డివిజన్ ఏడీఈ ఎం.విజయభాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఉదయం 10 నుంచి 11:30 గంటల వరకు

అంబర్‌పేట్ ఫీడర్ పరిధిలోని ఆకాశ్ నగర్, అంబర్‌పేట్, ఎం.సి.హెచ్. కాలనీ, రెడ్ బిల్డింగ్, రామకృష్ణ నగర్, వినాయక్ నగర్ పరిసరాల్లో ..

ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు

పటేల్‌నగర్, సీసీ షరాఫ్, తులసీ నగర్ ఫీడర్ల పరిధిలోని పటేల్ నగర్, కృష్ణా నగర్, అంబేద్కర్‌నగర్, వడ్డెర బస్తీ, సీసీ షరాఫ్ ఆసుపత్రి, భూమన్న గల్లీ, రాజేంద్రనగర్ కాలనీ, కాచిగూడ రైల్వే స్టేషన్, తులసీ నగర్, గోల్నాక, 6 నంబర్ మెయిన్ రోడ్డు పరిసరాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తారు.

మధ్యాహ్నం 1:30 నుంచి 2 గంటల వరకు

కృష్ణనగర్, డి.డి. కాలనీ ఫీడర్ పరిధిలోని కృష్ణా నగర్, తులసీ నగర్, గంగా నగర్, డి.డి. కాలనీ ఏ అండ్ బీ లైన్, రామచంద్రయ్య డిగ్రీ కాలేజ్, హిల్టన్ కేఫ్ పరిసర ప్రాంతాల్లో సరఫరా ఉండదు.

ఎంఈడీ పరీక్షా ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 27: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంఈడీ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఈడీ మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

THE CO-OPERATIVE HOUSING SOCIETY (NALLAKUNTA) LTD.
(Regd. No. 21027)
H.No. 2-2-1137/3/A/3/1, New Nallakunta, Hyderabad-500 044.

25-09-2024

NOTICE

To
The Respected Members,
The 75th General Body Meeting of the Co-Operative Housing Society (Nallakunta) Ltd. will be held on 30-09-2024 (Monday) at 11.30 A.M. in the premises of NHS under the Chairman Ship of J.Gopal Rao, Chairman P.I.C. of the Society. The members are make it convenient to attend the meeting without fail. Lunch follows:

J.Gopal Rao, Chairman P.I.C.

Note: Members are requested to furnish the following at Society Office from 11.00 A.M. at 4.00 P.M.
1) Admission No., 2) DOB/Age, 3) Profession, 4) Nominee, 5) Relation, 6) Cell No., 7) 4 Passport Size Photos (For ID Card & Voter List), 8) Change of Address proxies are not allowed. Members who fail to attend 2 GB meeting continuously liable for Disqualify.